www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య గోడి సుధాకర్
కులసచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వుల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 4 | సంచిక : 4 | 23-10-2023 | పుటలు : 4

# ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ తో నన్నయ వర్సిటీ ఎంవోయు



ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ తో ఎంవోయు కుదుర్చుకుంటున్న దృశ్యం

ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ తో ఆదికవి నన్నయ యూనివర్సిటీ అవగాహన ఒప్పందాన్ని (ఎంవోయు) కుదుర్చుకుంది. సోమవారం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ తో ఎంవోయు మరియు వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి, నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.పద్మరాజు, ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ అండ్ అసెస్మెంట్ యూనిట్ హెడ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తిరుమల అరోహి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, సభాధ్యక్షులు ఐ.క్యూ.ఎ.సి. డైరెక్టర్ డా.వి.పెర్సిస్ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ఉన్నత విద్య అభివృద్ధిపై ప్రత్యేక విజన్ ను కలిగి ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు ఇంటర్న్ షిప్ ద్వారా కొత్త మార్గదర్శకాలను అందిస్తున్నారని తెలిపారు. టెక్నాలజీ ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోవిడ్ సంక్షోభం తరువాత ఆన్లైన్ లెర్నింగ్ ఎక్కువగా అందుతుందన్నారు. జాతీయ విద్యావిధానానం 2020 అమలులో భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందన్నారు. దీనిలో ఆన్లైన్ ఎడ్యుకేషన్ కీలక పాత్రను పోషిస్తుందని చెప్పారు. నూతన విద్యా విధానాలతో ఉన్నత విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు, అధ్యాపకులు అప్ డేట్ అవుతూ ప్రయోజనకరమైన సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని చెప్పారు. ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ తో ఆదికవి నన్నయ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ ద్వారా అందించే సేవలను పూర్తి స్థాయిలో ఉపయోగించుకొనిన సాంకేతిక రంగంలో నన్నయ విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

వీసీ ఆచార్య కె.పద్మరాజు మాట్లాడుతూ ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. దీని వలన అధ్యాపకులకు విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి పరిజ్ఞానాన్ని పొందే అవకాశం ఉంటుందన్నారు. గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించేందుకు చేస్తున్న కృషిలో భాగంగా ఈ ఎంవోయు కుదుర్చుకున్నామన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ని పూర్తి స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమలు చేస్తుందని అన్నారు. సిఎం వై.ఎస్.జగన్మోహనరెడ్డి ఉన్నత విద్యకు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారని చెప్పారు. ప్రపంచంలోని ఐటీ రంగంలో ప్రతీ నాలుగురిలో ఒక తెలుగువాడు ఉంటాడని తెలిపారు. ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ ఎంవోయు తో విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలలకు కూడా ప్రయోజనాలు కలుగుతాయని తెలియజేసారు.

ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తిరుమల అరోహి మాట్లాడుతూ ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ లో 20 వేల కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ ఎంవోయు ద్వారా అధ్యాపకులు, విద్యార్థులు తమకు నచ్చిన కోర్సులలో రిజిస్టేషన్ చేయించుకొని, శిక్షణ పొందవచ్చునన్నారు. శిక్షణ పూర్తి అయిన తదుపరి సర్టిఫికెట్స్ అందిస్తామని వాటిద్వారా ఓపెన్ మార్కెట్ లో మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ఈ కోర్సులు చేయడం ద్వారా మిగిలి వారి కంటే టెక్నాలజీలో ఉన్నతంగా ఉంటారని తెలియజేసారు. విద్యాలయాలకు, సాఫ్ట్ వేర్ సంస్థలకు మధ్య దూరాన్ని తగ్గించేందుకు ఈ ఎంవోయు వారధిలా ఉపయోగపడుతుందన్నారు. లైఫ్ లాంగ్ లెర్నర్ లుగా ఉండాలని, నిత్య విద్యార్థిగా ఉన్న వారి ఆలోచనలు ఉన్నతంగా ఉంటాయన్నారు. ఇటీవల కాలంలో ట్రెండింగ్ లో ఉన్న చాట్ జిపిటి, అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఆటోమేషన్, ఎనలిటిక్స్, బ్లాక్ చైన్, బిగ్ డేటా టెక్నాలజీస్,సి లాగ్వెజ్, సైబర్ సెక్యూరిటీ, కోడింగ్, డేటా సైన్స్, ఎడ్జ్ కంప్లీటింగ్ వంటి టెక్నాలజీస్ పై పట్టు సాధించాలన్నారు. ఈ పోటీ ప్రపంచంలో అనవసరమైన ఫన్స్ కోసం సమయాన్ని వృదా చేయడకండి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటే బంగారు భవిష్యత్ ఉంటుందని తెలియజేసారు. సీనియర్ బిజినెస్ మేనేజర్ లెర్నింగ్ %--% ఇన్ఫోసిస్ డా.ఎస్.మీనాక్షి, ఇన్ఫోసిస్ లెర్నింగ్ స్పెషలిస్ట్ సహన కుమారస్వామి రిసోర్స్ పర్సన్స్ గా హాజరై నూతన టెక్నాలజీస్ కు సంబంధించిన అంశాలను ప్రెజెంటేషన్ ద్వారా అందించారు. తరువాత యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తిరుమల అరోహి లు ఎంవోయు పత్రాలపై సంతకాలు చేసి పత్రాలను మార్చుకున్నారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రత్యేకాతిథులుగా ఆచార్య జె.వి.ఆర్.మూర్తి (జె.ఎన్.టి.యు.కె), డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్ ఆచార్య పి.సురేష్ వర్మ, ఐ.క్యూ.ఎ.సి. డైరెక్టర్ డా.వి.పెర్సిస్, ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.బి.కెజియారాణి, డా.లతా, విశ్వవిద్యాలయ అధికారులు, అనుబంధ కళాశాలల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.




యత్ర నార్యస్తు పూజ్యంతే
రమంతే తత్ర దేవతాః

ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు. సమస్త దేవతా స్వరూపం స్త్రీ.
స్త్రీ శక్తికి సంబంధించిన పర్వదినమే విజయదశమి.

విజయదశమి శుభాకాంక్షలు!!

**- నన్నయవాణి**

## మంచిమాట






## కాకినాడ క్యాంపస్‌లో అబ్దుల్ కలాం జయంతి

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ నందు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.ప్రశాంతిశ్రీ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం 92 వ జయంతి వేడుకను పురస్కరించుకుని చిత్ర పటానికి పూలమాలలతో సత్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అబ్దుల్ కలాం వింగ్స్ ఆఫ్ ఫైర్ అనే పుస్తకంలో 'కలలు కనండి, కలలు కనండి, కలలు కనండి' అని తరచూ చెబుతుంటారని, కలలు ఆలోచనలుగా రూపాంతరం చెందుతాయని మరియు ఆలోచనలు కార్యాచరణకు దారితీస్తాయన్నారు. ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాం మార్గదర్శిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వక్తగా డా.ఎం.నాని బాబు, డా.అజయ్ రతన్ డా.స్టీఫెన్ జోసఫ్, డా.శ్రీరామరాజు, డా. హారిక, రాధామాధవి తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని పూలమాలలతో నివాళులు అర్పించారు.






## కాశ్మీర్‌లో రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన వీసీ పద్మరాజు

అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ ఆధ్వర్యంలో కొత్తగా నియమితులైన వైస్ ఛాన్సలర్స్‌కురౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. యూనివర్సిటీ ఆఫ్ కాశ్మీర్, శ్రీనగర్ లో జరిగిన సమావేశానికి ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె పద్మరాజు హాజరయ్యారు. భారతదేశంలోని నూతన విద్యా విధానానికి సంబంధించిన పలు కీలక అంశాలను దీనిలో చర్చించారని వీసీ తెలియజేశారు.





# సంపాదకీయం



## నిజమే కదా!

రామకృష్ణ ఆశ్రమం మైసూర్ వాళ్ళు చాలా కాలం క్రితం “హూ యామ్ ఐ” అని ఒక టెలిఫిల్మ్ తయారు చేశారు. అందులో ఒక సన్నివేశాన్ని గమనిస్తే ఒక వ్యక్తి సముద్రం పక్కన తెల్లవారుజామున చీకట్లో ఒడ్డున నడుస్తూ ఉంటాడు. చిన్న చిన్న పిల్ల కెరటాలు అతని కాలికి తాకుతూ ఉంటాయి. ఒకచోట అతని కాలికి ఏదో బరువుగా,ఒక చిన్న గోనెసంచి మూటలాంటిది తగులుతుంది. ఆ చీకట్లోనే దాంట్లో ఏమున్నాయని చూస్తాడు. చేతికి రాళ్లు తగులుతాయి. సరే అని వాటిని తీసుకుని అటూ ఇటూ తిరుగుతూ కెరటాల్లోకి విసురుతుంటాడు. అలా చేయటం సరదాగా అతనికనిపిస్తూ ఉంటుంది. కాసేపటికి వెలుగొస్తుంది. చివరికి నాలుగైదు రాళ్లు చిన్న చిన్నవి చేతిలో మిగులుతాయి. ఆ వెలుగులో అవి రాళ్లు కాదని, వజ్రాలనే విషయాన్ని అతను గమనిస్తాడు.

ఇప్పటివరకు తాను కెరటాల్లోకి విసిరేసినవి వజ్రాలని, అది వజ్రాల మూటని తెలుసుకుని ఆశ్చర్యానికి గురై వెంటనే కెరటాల్లోకెళ్ళి తాను విసిరేసిన వాటిని వెతకటానికి ప్రయత్నం చేస్తాడు.అవక్కడ ఉండవు కదా.ఎందుకంటే ఎగసి పడుతున్న కెరటాల సమూహమది.

నిరుత్సాహంగా అతను కెరటాల్లోంచి ఒడ్డు వైపుకు నడిచొస్తూ ఉంటాడు.స్క్రీన్ మీద కింద కొన్ని ఇంగ్లీషులో సెంటెన్స్ లు వెళ్తూ ఉంటాయి.ఆ వాక్యాల సారాంశం ఏమంటే....

చీకటిగా ఉండటం కారణంగా అవి విలువైన వజ్రాలని అతనికి తెలియలేదు. అందువల్లే వాటినతను కోల్పోయాడు. వెలుగొచ్చిన తర్వాత తన చేతిలో ఉన్నవి వజ్రాలని గమనించాడు.

కొన్నిటి పట్ల అవగాహన లేకపోవటం వల్ల,కొన్ని విషయాల్లో మనం పాల్గొనకపోవటం వల్ల చాలా గొప్ప గొప్ప విషయాలను, పుస్తకాలను,వ్యక్తులను, ఉపన్యాసాలను,కొన్ని మాటలను,సందర్భాలను,బంధాలను మనం ఇలాగే కోల్పోతూ ఉంటాం అని.

నిజమే కదా...చాలా మంచి పుస్తకాల్ని మనం మిస్ అవుతూ ఉంటాం. ఇది చాలా మంచి పుస్తకం అని గమనించి దీన్ని ఎప్పుడు ప్రచురించి ఉంటారని చూస్తే సుమారుగా పదేళ్ల క్రితమని ఉంటుంది. పది సంవత్సరాల నుండి ఇటువంటి పుస్తకమొకటి ఉందని నాకు తెలియలేదని అనుకుంటాం. నువ్వు ఆ మీటింగ్ కి రాలేదు కానీ ఆయన చాలా బాగా మాట్లాడారు చాలా విషయాలు అందులో ఉన్నాయి అని ఫ్రెండ్ చెప్పినప్పుడు అరే నేను వెళ్లి ఉండాల్సిందని అనుకుంటాం. ఇలా పుస్తకాల్ని,వ్యక్తుల్ని, కొన్ని సన్నివేశాల్ని, కొన్ని ఉపన్యాసాల్ని, కొన్ని సందర్భాల్ని వాటి గురించి మనకు తెలియక పోవటంవల్ల లేదా మన అలసత్వం వల్ల కోల్పోతూ ఉంటాం. అలా కోల్పోకుండా వాటిని పొందటానికి ప్రయత్నం చేయాలని టెలిఫిల్మ్ లోని ఆ చిన్న సందర్భం మనకి గొప్ప సందేశాన్ని అందిస్తుంది.చీకట్లోంచి వెలుగులోకి వచ్చినప్పుడే కదా మనకన్నీ కనిపించేది.అర్థమయ్యేది!

అవును.మనం తెలియకుండానే మిస్ అయిపోతుంటాం. అవకుండా ఉండటానికి ప్రయత్నం చేయటమనేదొక్కటే మన చేతిలో ఉన్న పని.అంతే!



## నన్నయలో నూతన భవనాలకు ఈసీ ఆమోదం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాంగణంలో రూ. 28.3 కోట్ల వ్యయంతో నూతనంగా సైన్స్ కాలేజ్, ఎగ్జామినేషన్ భవనాల నిర్మాణానికి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆమోదం లభించిందని ఈసీ చైర్మన్, వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. సోమవారం యూనివర్సిటీలో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఈసీ చైర్మన్ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఎక్స్ ఎఫిసియెంట్ మెంబర్ యాప్షీ చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి, ఈసీ సభ్యులు సభ్యులు ప్రొఫెసర్ డా.పెనుమెత్స సురేష్ వర్మ, యూనివర్సిటీ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల, అనుబంధ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జ్యోతి, యూనివర్సిటీ కాలేజ్ అధ్యాపకురాలు డా.కె.నూకరత్నం, అనుబంధ కళాశాల అధ్యాపకురాలు వసంతలక్ష్మి, ఈ.డి.సి.ఐ.ఎల్ జనరల్ మేనేజర్ షేక్ సులేమాన్, లిటిల్ రోస్ డిగ్రీ కాలేజ్ ప్రెసిడెంట్ అండ్ కరస్పాండెంట్ గంధం నారాయణరావు, దేవి ఆక్వా ఫీడ్స్ జనరల్ మేనేజర్ రాజ్ కుమార్, కమర్షియల్ టెక్సిస్ ఫార్మర్ అడిషనల్ కమిషనర్ వై.సత్యనారాయణ హాజరయ్యారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని విద్య, పరిపాలన, నూతన నిర్మాణాలు, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా చేపట్టనున్న అధ్యాపక పోస్టుల భర్తికి సంబంధించిన రేషనలైజేషన్ విషయాలపై చర్చించారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ పద్మరాజు తెలియజేస్తూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాంగణంలో నూతనంగా రెండు భవనాలను నిర్మించేందుకు ఈసీ ఆమోదం లభించిందన్నారు. విశ్వవిద్యాలయ నిధుల నుండి రూ. 28.3 కోట్లు తో నూతనంగా సైన్స్, ఎగ్జామినేషన్ భవనాలను నిర్మిస్తున్నారు. అలాగే నన్నయ విశ్వవిద్యాలయంలో అధ్యాపక పోస్టుల భర్తీకి సంబంధించి ఆమోదం లభించిందన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో మొత్తం 99 అధ్యాపక పోస్టుల నియామకానికి సంబంధించి ఆమోదం లభించిందన్నారు. దీనిలో ఎనిమిది బ్యాగ్ లాగ్ పోస్టులు కాకుండా 91 పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల అవుతుందన్నారు. 14 విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టులు దీనిలో ఉన్నాయన్నారు. యూజీసీ నిబంధనలు, కోర్టు ఆదేశాలు అనుగుణంగా రోస్టర్ విధానంలో, వర్కింగ్ టీచింగ్ ఫ్యాకల్టీకి పదిశాతం రిజర్వేషన్ తో నియామకం జరుగుతుందన్నారు. తాడేపల్లిగూడెం క్యాంపస్ లో రెండు ల్యాబ్స్ కు, కాకినాడ క్యాంపస్ భవనాన్ని ఆధునీకరించేందుకు అనుమతి లభించిందన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించిన మరికొన్ని విషయాలపై చర్చించామని తెలియజేసారు.






## కాకినాడ క్యాంపస్‌లో ఫిట్ ఇండియా ప్రోగ్రాం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు జాతీయ సేవా సమితి (ఎన్ఎస్ఎస్) ఆఫీసర్ డా.ఎం శ్రీదేవి ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం చేపట్టిన ఫిట్ ఇండియా అండ్ ఫ్రీడం రన్ వాక్ 4.0 కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు ఫ్రీడం రన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా క్యాంపస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతిశ్రీ పాల్గొని విద్యార్థులకు జండాఊపి రన్ ప్రారంభించారు.




### ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల నర్సాపురం

శ్రీ వై.ఎన్.కళాశాల న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ స్థాయిని సముపార్జించుకున్న సందర్భంగా కళాశాల మేనేజ్మెంట్ సిబ్బంది,అలుమ్ని,విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు!!

- నన్నయవాణి

# CURRENT AFFAIRS

1) భారతీయ హాకీపై స్పోర్ట్స్‌స్టార్ రచించిన 'హాకీ & ఇండియా ు ఎ గోల్డెన్ లెగసీ' పుస్తకాన్ని ఏ రాష్ట్రం/%ఖు% విడుదల చేసింది....
(ఒడిషా)

2) ఆయుర్వేదంలో వైద్య విలువ ప్రయాణాన్ని ప్రోత్సహించడానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ ఏ సంస్థతో భాగస్వామ్యం కలిగి ఉంది....
(ఇండియా టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్)

3) చైనా తర్వాత, 'ట్రేడ్-ప్లస్-వన్' (T+1) సెటిల్‌మెంట్ సైకిల్‌ను ప్రారంభించిన ప్రపంచంలో రెండవ దేశం ఏది.....
(భారతదేశం)

4) ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (FCI) ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ కింద ఏ ఉత్పత్తిని విక్రయించడానికి ఆమోదించింది.....
(గోధుమ)

5) సూయజ్ కెనాల్ స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో భారతీయ పరిశ్రమలకు భూమిని కేటాయించాలని ఏ దేశం ప్రకటించింది.....
(ఈజిప్ట్)

6) ఇప్పటి వరకు ఆరు గ్రాండ్‌స్లామ్‌లను గెలుచుకున్న ఏకైక భారతీయ టెన్నిస్ క్రీడాకారిణి ఎవరు......
(సానియా మీర్జా)

7) భారతదేశంలో 10 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించిన ఎంప్లాయిమెంట్ డ్రైవ్ పేరు ఏమిటి.....
(రోజ్‌గార్ మేళా)

8) 'మిల్లెట్స్ & ఆర్గానిక్స్ 2023 - ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్'కి హోస్ట్‌గా ఉన్న నగరం ఏది.....
(బెంగళూరు)

9)ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ మరియు పంజాబ్ తర్వాత ఏ రాష్ట్రం ఇటీవల ప్రభుత్వ ఉద్యోగుల కోసం పాత పెన్షన్ స్కీమ్ (OPS)ని పునరుద్ధరించింది.....
(హిమాచల్ ప్రదేశ్)

10)ఏ దేశం ఇటీవల తన స్థానిక ప్రజల కోసం జాత్యహంకార దూషణలను ఉపయోగించిన స్థలాలకు పేరు మార్చింది....
(USA)

11) ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔఎఊ%) ఇటీవల ఏ వ్యాధికి వ్యతిరేకంగా అత్యవసర చర్యలు తీసుకోవాలని ఆగ్నేయాసియా దేశాలను కోరింది.....
(తట్టు)

12) విద్యుత్ రంగం కోసం విపత్తు నిర్వహణ ప్రణాళికను విడుదల చేసిన సంస్థ ఏది.....
(సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (CEA)

13) వార్తల్లో కనిపించిన దామ్, ఒక....
(మాల్వేర్)

14)భారతదేశం కోసం 'దేశ భాగస్వామ్య వ్యూహాన్ని' ప్రారంభించిన సంస్థ ఏది....
(ADB)

15) 'సెంట్రలైజ్డ్ లాబొరేటరీ నెట్‌వర్క్ (%జూచీ%)'లో ఏ ఆసియా దేశం చేరింది....
(భారతదేశం)

16)అంగారక గ్రహం నుండి భూమికి మొదటిసారిగా గ్రహాంతర సంకేతం వచ్చిందని ఏ అంతరిక్ష సంస్థ ధృవీకరించింది.....
(ESA)

17) మహాకాల్ లోక్ కారిడార్' ఎక్కడ ఉంది.....
(మధ్యప్రదేశ్)

18) NABH (నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్) గుర్తింపు పొందిన మొదటి AIIMS ఏది.....
(AIIMS నాగ్‌పూర్)

19) 'భారతీయ రైల్వేలలో పట్టాలు తప్పడం' పేరుతో ఏ సంస్థ నివేదికను విడుదల చేసింది.....
(CAG)

20) ఇటీవల ప్రయోగించిన వరుణాస్త్రం అంటే ఏమిటి.....
(యాంటీ సబ్‌మెరైన్ టార్పెడో)

21) ఏ నగరానికి చెందిన మాల్వియా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (MNIT) ఆనకట్టల భూకంప భద్రత కోసం జాతీయ కేంద్రంగా గుర్తించబడింది.....
(జైపూర్)

22) హైడ్రోకార్బన్ నిక్షేపాలను గుర్తించేందుకు ఏ సంస్థ ఏరియల్ సీస్మిక్ సర్వేను ప్రారంభించింది.....
(ఆయిల్ ఇండియా లిమిటెడ్ (OIL)

23) ప్రపంచంలోనే అతిపెద్ద ఇసుక ద్వీపం ఫ్రేజర్ ద్వీపం ఏ దేశంలో ఉంది....
(ఆస్ట్రేలియా)

24) రాష్ట్రానికి చెందిన పద్మ అవార్డు గ్రహీతలకు రూ.10,000 నెలవారీ పెన్షన్‌ను ఏ రాష్ట్రం ప్రకటించింది.....
(హర్యానా)

25) ప్రపంచంలోనే మొట్టమొదటి మహిళల కబడ్డీ లీగ్‌కు ఆతిథ్యమిచ్చే నగరం ఏది.....
(దుబాయ్)




## GEOGRAPHY

1) కాశ్మీర్ మరియు కార్గిల్ ఏ పాస్‌ల ద్వారా అనుసంధానించబడి ఉన్నాయి....
(పెన్సి లా పాస్)

2) ఆరావళిలో ఇసుక దిబ్బలతో కూడిన శుష్క స్థలాకృతి యొక్క ప్రాంతాన్ని ఏ పేరుతో పిలుస్తారు.....
(బర్ఖాన్స్)

3) చిర్మిరి హిల్ స్టేషన్ భారతదేశంలోని ఏ రాష్ట్రంలో ఉంది.....
(ఛత్తీస్‌గఢ్)

4) చిత్ర పౌర్ణమి పండుగ తమిళనాడులోని ఏ బీచ్‌లలో ప్రసిద్ధి చెందింది....
(పూంపుహార్ బీచ్)

5) సార్హుల్ పండుగను భారతదేశంలోని ఏ రాష్ట్రంలోని గిరిజన ప్రజలు జరుపుకుంటారు.....
(జార్ఖండ్)

6) అంటార్కిటికాలో అత్యంత వేగంగా కరుగుతున్న గ్లేసియర్ ఏది.....
(పైన్ ఐలాండ్ గ్లేసియర్)

7) దేశంలో పర్యావరణ చట్టాలను సమీక్షించేందుకు ఏ కమిటీని ఏర్పాటు చేశారు.....
(సుబ్రమణియన్ కమిటీ)

8) ఎడారీకరణను ఎదుర్కోవడానికి ఐక్యరాజ్యసమితి కన్వెన్షన్ అనేది ఏ సంవత్సరంలో స్థాపించబడింది.....
(1994)

9) ఇంటర్నేషనల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఏజెన్సీ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది.....
(అబుదాబి)

10) ప్రతి ట్రోఫిక్ స్థాయిలో క్రమంగా అధోకరణం చెందని రసాయనాల సంచితాన్ని బిబి అంటారు.....
(బయోలాజికల్ మాగ్నిఫికేషన్)

## Indian History MCQ

1) జీవించి ఉన్న వ్యక్తిలో దంతాల డ్రిల్లింగ్ కోసం మానవ చరిత్రలో అత్యంత పురాతనమైన సాక్ష్యం కింది ఏ సంస్కృతిలో కనుగొనబడింది..... (మెహర్‌ఘర్)

2) మౌర్య సామ్రాజ్యంలో, గనుల అధిపతి యొక్క శాఖ పేరు ఏమిటి.....
(కర్మాంతిక)

3) దేని ప్రకారం హిమాలయాలు మరియు నర్మదాల మధ్య ఉన్న భూమిని 16 స్వతంత్ర రాష్ట్రాలుగా విభజించారు....
(అంగుత్తర నికాయ)

4) సుల్తానులలో ఎవరు మొదటిసారిగా రైతులపై నీటిపారుదల పన్ను విధించారు....
(ఫిరోజ్ తుగ్లక్)

5) మొఘల్ రాజధానిని ఆగ్రా నుండి ఢిల్లీకి మార్చిన మొఘల్ చక్రవర్తి ఎవరు....
(షాజహాన్)

6) ప్రారంభ మధ్యయుగ భారతదేశంలోని ఏ కులానికి చెందిన వారు ఉప్పు, వైన్, మాంసం మొదలైన కొన్ని వస్తువులతో దుకాణాలలోకి ప్రవేశించడాన్ని నిషేధించారు....
(వైశ్యులు)

7) ఉత్తర భారతదేశంలోని హిందూ లూథర్ అని ఎవరిని తరచుగా పిలుస్తారు.....
(ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్)

8) 1945-47 చర్చల సమయంలో మహాత్మా గాంధీ మరియు లేబర్ ప్రభుత్వానికి మధ్య దూతగా ఎవరు వ్యవహరించారు....
(సుధీర్ గోష్)

9) ఒరిస్సా బీహార్-ఒరిస్సా ప్రావిన్స్ మరియు మద్రాస్ ప్రావిన్స్ నుండి కొన్ని భాగాలను చెక్కడం ద్వారా ప్రత్యేక ప్రావిన్స్‌గా ఏ సంవత్సరంలో సృష్టించబడింది.....
(1936)

10) "ఇంగ్లండ్ కిరీటం భారతదేశంలో ప్రశ్నించబడని మరియు సర్వోన్నత శక్తి" అని ప్రకటించింది ఎవరు.....
(లార్డ్ కానింగ్)

## INDIAN POLITY

1) రిజిస్ట్రేషన్ ద్వారా పౌరసత్వం పొందడానికి దరఖాస్తు చేయడానికి ముందు భారతీయ సంతతికి చెందిన వ్యక్తి ఎన్ని సంవత్సరాల పాటు భారతదేశంలో సాధారణ నివాసి అయి ఉండాలి.....
(7 సంవత్సరాలు)

2) రాష్ట్రాలు మరియు కేంద్రం మధ్య ఆదాయ-భాగస్వామ్య ఏర్పాటును క్రమబద్ధీకరించడానికి ఫైనాన్స్ కమిషన్ కలిగి ఉండాలనే నిబంధన కింది ఏ ఆర్టికల్‌లో రాజ్యాంగంలో భాగం.....
(ఆర్టికల్ 280)

3) అణగారిన తరగతులకు ప్రత్యేక ఓటర్లను అందించడం ద్వారా మత ప్రాతినిధ్య సూత్రాన్ని ఏ చట్టం విస్తరించింది.....
(భారత ప్రభుత్వ చట్టం, 1935)

4) అత్యవసర ఆర్థిక నిబంధనలు రాష్ట్రాల ఆర్థిక స్వయంప్రతిపత్తికి తీవ్రమైన ముప్పు కలిగిస్తాయి" అని ఎవరు చెప్పారు....
(HN కుంజ్రు)

5) పార్లమెంటు ఏ సంవత్సరంలో న్యాయ సేవల అధికారుల చట్టాన్ని రూపొందించింది.....
(లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్, 1987)

6) సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ లోకల్ గవర్నమెంట్ ఎప్పుడు ఏర్పాటు చేయబడింది.....
(1954)

7) పదకొండవ షెడ్యూల్‌లో పంచాయితీల యొక్క ఎన్ని క్రియాత్మక అంశాలు ఉన్నాయి....
(29)

8) రాష్ట్ర రాజకీయ పార్టీగా గుర్తించడానికి సాధారణ లేదా అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని ఒక పార్టీకి మొత్తం ఓట్లలో ఎంత శాతం అవసరం.....
(6 %)

9) 2004లో కస్టడీలో ఉన్న వ్యక్తి ఓటు వేయడానికి అనర్హుడైతే, అతను లేదా ఆమె కూడా ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులుగా ప్రకటించాలని ఏ హైకోర్టు పేర్కొంది.....
(పాట్నా హైకోర్టు)

10) ఎన్నికల వివాదాల తీర్పు కోసం ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడానికి తగిన శాసనసభకు (పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభ) ఏ ఆర్టికల్ అధికారం ఇస్తుంది.....
(323 A)

- డా.శ్రీధర్

# ప్రపంచ ఆహార దినోత్సవం

**(అక్టోబర్ 16)**

ప్రపంచ ఆహారదినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 16న జరుపుకుంటున్నాం.దీనికి కారణం 1945,అక్టోబర్ 16న ఐక్యరాజ్యసమితి యొక్క ఆహార మరియు వ్యవసాయక సంస్థ (ఎఫ్.ఏ.ఓ) స్థాపించబడింది.ఈ సంస్థ గౌరవార్థం అక్టోబర్ 16న "ప్రపంచ ఆహార దినోత్సవం" గా జరుపుకుంటున్నాం.

ఈ కార్యక్రమాన్ని మొదటిసారిగా 1981 వ సం.లో జరుపుకోవడం జరిగింది.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 150 పైగా దేశాలు ఈ ఆహార దినోత్సవం జరుపుకుంటున్నాయి.

ఆహారంలేనిదే జీవంలేదు. మనిషి ప్రాథమిక అవసరాలలో అతి ముఖ్యమైనది ఆహారం. రుచులు,రకాల్ని పక్కన పెడితే తిండి లేనిదే మానవుడికి మనుగడలేదు. ఆకలిలేమితో అనేక రకాల వ్యాధులు కూడావస్తాయి. అందుకే ఆహారం విలువ, పౌష్టికాహారం,ఆరోగ్యానికి ఎటువంటి ఆహారం తీసుకోవాలో వంటి అంశాలపై ప్రజలలో అవగాహన తీసుకురావడానికి ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం కొన్ని అంశాలను ప్రాధాన్యతగా తీసుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.తొలి ఆహార దినోత్సవం నాడు 'ఆహారానికి తొలి ప్రాధాన్యత' అనే అంశం తీసుకున్నారు.గత ఏడాది 'సంక్షోభ సమయంలో ఆహారభద్రత' అనే అంశం తీసుకున్నారు.ఈ ఏడాది 'నీటితోనే జీవం-నీటితోనే ఆహారం' అనే అంశం తీసుకొని భూమిపై జీవుల మనుగడకు సాధించాలంటే నీటికి ప్రాధాన్యత ఇవ్వాలని,ఆహారానికి పునాది నీరే అనే అంశాన్ని ప్రస్తావించింది.అయితే ప్రపంచంలో 70 శాతం మంది జీవనాధారంగా ఉన్న వ్యవసాయంలో ప్రభుత్వం చిన్నచూపు చూడడం, ప్రతికూల వాతావరణ పరిస్థితులు కారణంగా రోజురోజుకీ ఆహార దిగుబడి తగ్గిపోతుంది. ఆకలి, పేదరికం అధికమవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న జనాభాకు అనుగుణంగా ఆహార సరఫరా జరగడం లేదు.దీని కారణంగా ప్రపంచంలో 900 మిలియన్ల మంది దీర్ఘకాలంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఆసియా ఖండంలో 60 శాతం మంది, ఆఫ్రికాలో 75% మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. రాబోయే కాలంలో




ఆహార ఉత్పత్తి కంటే జనాభా పెరిగిపోయే ప్రమాదం చాలా ఉంది.అందువల్ల ఆహార దిగుబడిపై అన్ని దేశాలు అవగాహన పెంపొందించుకోవలసి ఉంటుంది. దీనికోసం ప్రభుత్వాలు చొరవ చూపాలి.

ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయిన ఆకలి, పోషకాహార లోపం మొదలైన వాటికి తక్షణ పరిష్కార చర్యల్ని చూపాలి. వ్యవసాయ రంగంలో నూతన మార్పులు తీసుకువచ్చి పంట దిగుబడి పెంచేలా చర్యలు చేపట్టాలి. అభివృద్ధి చెందిన దేశాలు పారిశ్రామిక రంగంతో పాటు వ్యవసాయ రంగానికి కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. భవిష్యత్తులో ఆకలి కేకలు, పోషకాహార లోపం లేని సమాజాన్ని నిర్మించేలా చేయాలంటే ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా కృషి చేయాల్సి ఉంటుంది.ఆ దిశగా ఐక్యరాజ్యసమితి తో పాటు అన్ని దేశాల ప్రభుత్వాలు ప్రజలు కూడా చొరవ చూపాల్సి ఉంటుంది.

**- బి.సుశాంత్ కుమార్, ఎమ్మెస్సీ.,ఎమ్.ఎడ్.**

# ఐక్యరాజ్యసమితి ఆవిర్భావం

ఐక్యరాజ్యసమితి 1945వ సంవత్సరంలో అక్టోబరు 24న ఆవిర్భవించింది .రెండో ప్రపంచ యుద్ధమే ఐక్యరాజ్య సమితి ఆవిర్భావానికి మూల కారణం. ప్రపంచ దేశాలు మరియు ప్రజలు వారి జీవిత కాలంలోనే మానవాళి దుర్భర విషాదంలో ముంచెత్తిన భయంకర యుద్ధాలు జరిగాయి. ఎన్నో నష్టాలను కలిగించి చేదు గుర్తులను మిగిల్చి వెళ్ళింది. భావితరాలను కాపాడటం కోసం ప్రపంచవ్యాప్తంగా ఒక అంతర్జాతీయ సంస్థను ఏర్పాటు చేయటం జరిగింది. అన్ని రాజ్యాలకు గాను పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించుకున్నారు.




పాసిస్టుల నాజీ శక్తుల దౌర్జన్యానికి గురైన దేశాలు ముఖ్యంగా జెకో స్లో వేకియా, బెల్జియం , నార్వే, పోలాండ్ లు లండన్ నగరంలో సమావేశం అయ్యాయి. వీటితోపాటు బ్రిటన్ ,ఆస్ట్రేలియా ,కెనడా వంటి దేశాలు కూడా కలిసాయి. ఐక్యరాజ్యసమితి ఏర్పడటానికి అట్లాంటిక్ చాటర్ తొలిమెట్టుగా చెప్పవచ్చు.ఈ సమావేశంలో అట్లాంటిక్ మహాసముద్రంలో ఒక యుద్ధనౌకపై జరిగింది. బ్రిటన్ ప్రధాని మరియు అమెరికా అధ్యక్షుడు ముఖ్య అతిథులుగా ఉన్నారు.ఈ సమావేశంలో 8 అంశాలతో కూడిన ఒక ప్రకటనపై ఇద్దరు సంతకాలు చేశారు.

పెర్ల్ హార్బర్ సంఘటన జరిగిన కొన్ని వారాలకు ఐక్యరాజ్యసమితి అనే పేరును మొదటిసారిగా వాడుకలోకి తెచ్చారు. ఈ సమావేశంలో యుద్ధ కాలంలోనే కాగా శాంతి కాలంలో కూడా పరస్పరం సహకరించుకోవాలని తీర్మానించారు. 1942లో 26 దేశాలు అట్లాంటిక్ వడంబడికను ఆమోదిస్తూ ఒక ప్రకటన చేశాయి ఈ ప్రకటనలో అమెరికా, బ్రిటన్, రష్యా ఆస్ట్రేలియా, కెనడా యుగోస్లేవియా, గ్రీస్ ,పోలాండ్ ఉన్నాయి.

ఐక్యరాజ్యసమితి ఏర్పాటు కోసం ఎన్నో సమావేశాలు జరిగాయి. వీటిలో మాస్కో సమావేశం అధిక ప్రాముఖ్యం సంతరించుకున్నది. అని చెప్పవచ్చు అగ్ర రాజ్యాల విదేశాంగ మంత్రులు కార్యదర్శులు ,ప్రధానులు పాల్గొని వెంటనే శాంతిని కోరుకునే అంతర్జాతీయ వ్యవస్థను నెలకొలపాలి అన్ని రాజ్యాలకు సమాన అవకాశాలు ఇవ్వాలి అని తీర్మానించుకున్నాయి.

డం బార్టన్ బాక్స్ సమావేశం వాషింగ్టన్ లో ఏర్పాటు చేశారు ఐక్యరాజ్యసమితి నిర్మాణం కోసం ఈ సమావేశం కీలకపాత్ర వహించడం జరిగింది. సర్వ ప్రతినిధి సభ భద్రతా మండలి సచివాలయం, ధర్మ కర్తృత్వమండలి అంతర్జాతీయ న్యాయస్థానం ద్రవ్యనిధి వంటి అంశాలు ఉండాలని నిర్ణయించింది ఈ సమావేశంలో వీటు అధికారంపై కూడా చర్చలు జరిగాయి.

యాల్టా సమావేశంలో అంతర్జాతీయ భద్రత కోసం ఒక సంస్థను ఏర్పరచాలన్న ఒక ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.5 అగ్ర రాజ్యాలకు అమెరికా ,బ్రిటన్ ఫ్రాన్స్, రష్యా ,చైనలకు విటో అధికారం ఉండాలని అంగీకారం కుదిరింది. ఈ దేశాలు భద్రతామండలి శాశ్వత సభ్యదేశాలు గా నిర్ణయించారు.

శాన్ ఫ్రాన్సిస్కో సమావేశంలో ఐక్యరాజ్యసమితి ఏర్పాటు నిమిత్తం చివరి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 111 ప్రకరణలతో కూడిన ఐక్యరాజ్యసమితి చాట్టర్ ను ఆమోదించి అది 24 అక్టోబర్ 1945 నుంచి అమల్లోకి వస్తుందని ప్రకటించారు.

ఐక్యరాజ్యసమితి సాధరణ సభ మొదటి సమావేశం 1946 సంవత్సరంలో జనవరి 10వ తేదీ లండన్ లో జరిగింది. పొలండ్ తో సహా మొత్తం 51 దేశాలు సంతకాలు చేశాయి ప్రపంచ జనాభా దృష్టిలో చూస్తే 51 దేశాలు 80% ప్రపంచ ప్రజలకు ప్రాతినిధ్యం వహించేటట్లు ఆనాటి నిపుణులు అభిప్రాయపడ్డారు.

ఐక్యరాజ్య సమితి చాటర్ చాలా ముఖ్యమైనది. ఇందులో సభ్య రాజ్యాల లక్ష్యాలు, ఆశయాలు, ఒప్పందాలు, నియమ ,నిబంధనలు మొదలగునవి ఉంటాయి. ఇది ఐక్యరాజ్య సమితి రాజ్యాంగానికి పీఠిక వంటిది.

ఏ కొత్త దేశానికైనా ఐక్యరాజ్యసమితి సభ్యత్వం లభించాలంటే ముందు భద్రతా సమితి సిఫార్సు అవసరం. భద్రతా సమితి సిఫార్సు పొందటానికి శాశ్వత సభ్యరాజ్యాలైన అమెరికా, ఇంగ్లాండ్ ,రష్యా ,ఫ్రాన్స్, చైనాల ఆమోదం అవసరం. వీటితోపాటు శాశ్వత సభ్య దేశాలు అంగీకరమసరం వీటో అధికారం ఈ దేశాలకు ఎంతో ముఖ్యమైనది. ఐక్యరాజ్య సమితి ప్రస్తుత సభ్యుల సంఖ్య 193 గా ఉన్నాయి. ఐక్యరాజ్యసమితిలో ఆరు ప్రధానంగాలు ఉన్నాయి అవి సాధరణ సభ ,,భద్రతా మండలి ఆర్థిక సాంఘిక సమితి, ధర్మకతృత్వ సంఘం, అంతర్జాతీయ న్యాయస్థానం, సచివాలయం ఈ అంగాలన్నీ ఐక్యరాజ్యసమితికి "హృదయం" వంటివి.

ఐక్యరాజ్యసమితిలో 51 వ్యవస్థాపక దేశాల్లో భారతదేశం .ఒకటి మన దేశం అంతర్జాతీయ సంబంధాల్లో చాట్టర్ లోని ఉద్దేశాలను, సూత్రాలను, షరతులను నిరంతరం పాటిస్తూ వచ్చింది. అంతర్జాతీయ శాంతి భద్రతల ను కాపాడుతుంది . సభ్య దేశాల మధ్య స్నేహ సంబంధాలను బలపరుస్తుంది. ఆర్థిక సాంఘిక సాంస్కృతిక రంగాల్లో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడంలో వలస పాల నుంచి విముక్తి కోసం పాటు పడటంలో జాతి వివక్షను రూపుమాపటంలో మన దేశం విశేష కృషి చేస్తుంది.

ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేసినప్పటి నుంచి అన్ని ప్రధాన అంశాలలో సంస్థలలో మన దేశానికి ప్రాతినిధ్యం ఉంది. 1953 లో శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఐక్యరాజ్యసమితి సాధారణ సభకు ప్రధమ మహిళా అధయక్షురాలిగా ఎన్నిక అయ్యారు . భద్రతా సమితి లో శాశ్వత సభ్యులుగా కాకపోయినా 2 సంవత్సారాల కూ ఒక్కసారి అలా ఐదుసార్లు మన దేశం సభ్యత్వం పొందింది. 1947 లో మానవ హక్కుల సంఘం ఏర్పాటు అయినప్పటినుండి మన దేశానికి సభ్యత్వం ఉంది.

ఐక్యరాజ్యసమితిలో ఇది ప్రపంచ చర్చావేదిక వంటిది. ఈ సభలో అన్ని అంశాలను చర్చించడం జరుగుతుంది నిర్ణయాలను తీసుకోవడం జరుగుతుంది ఇది చాలా కీలకమైన సభ సర్వ ప్రతినిధి సభ ద్వారా ప్రతి సభ్య రాజ్యానికి ఒక్క ఓటు వుంటుంది అర్హత గల ఏ సభ్య రాజ్యమైన దరఖాస్తు చేసుకోవచ్చు ఇందులో ఓటింగ్ ద్వారా అన్ని విషయాలను నిర్ణయిస్తారు. సాధన విషయాలను సాధారణ మెజార్టీతో ఈ సభ ఆమోదిస్తుంది. ముఖ్యమైన విషయాల ప్రేమలో 3/2 వంతు మెజార్టీ అవసరం. దేశాల మధ్య సమస్యలను శాంతియుత మార్గం ద్వారా పరిష్కరించడానికి వీలు కల్పిస్తుంది.

**- దీప్తి,ఏం. ఏ.పొలిటికల్ సైన్స్,**
**బి.ఎడ్.అనూర్.**

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in